Namasthe Telangana Dt 24/04/23



సమావేశంలో మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు


ఎన్వీఎస్ రెడ్డికి సివిల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేస్తున్న వెంకయ్యనాయుడు

# అభివృద్ధిలో సివిల్స్ అధికారులది కీలక పాత్ర

**● మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

ముషీరాబాద్, ఏప్రిల్ 23 : సివిల్స్ సర్వీసులో ప్రవేశించేవారు రేపటి సమాజం కోసం దూరదృష్టితో నడుచుకుంటూ క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. ఉన్నతమైన సివిల్ సర్వీసు అధికారులు సక్రమంగా, సమర్థవంతంగా సేవా భావంతో విధులు నిర్వర్తిస్తే దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఆదివారం నేషనల్ సివిల్ సర్వీసు డేను పురస్కరించుకొని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో పలువురు విశ్రాంత సివిల్స్ అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సర్వీసులో ఉన్నవారు, చేరబోయే వారు నీతి నిజాయితీతో పని చేయాలని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాల్సిన అవసరంఉందన్నారు. రాజకీయాల్లో ప్రమాణాలు పడిపోతున్నాయని, మంచి నాయకులను ఎన్నుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కులాలు, మతాల ఆధారంగా కాకుండా ప్రజల కోసం పని చేసే వారికే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం విశ్రాంత ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ, ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులు టి.తరుణ్‌కుమార్‌రెడ్డి, ధీరజ్‌కుమార్, తరుణ్‌రెడ్డి, వివేకానందలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధికారులు కె.పద్మనాభయ్య, ఎం.గోపాలకృష్ణ, అనంత పద్మనాభరావు, ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గణేశ్, 21 సెంచరీ ఐఏఎస్ అకాడమి చైర్మన్ పి.కృష్ణప్రదీప్, డైరెక్టర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

Andhra Jyothy Dt 24/04/23


ఎన్వీఎస్‌రెడ్డికి అవార్డు అందజేస్తున్న వెంకయ్యనాయుడు

# ఎన్వీఎస్ రెడ్డికి సివిల్ సర్వీసెస్ ఎక్సలెన్స్ అవార్డు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ట్వంటీ ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సివిల్ సర్వీస్ డే వేడుకల్లో హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి సివిల్ సర్వీసెస్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేశారు. నాలుగు దశాబ్దాలపాటు ప్రభుత్వ సంస్థల్లో ఆయన అందిస్తున్న విశేష సేవలకు, వివిధ ఆవిష్కరణలకు గుర్తింపుగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్‌రెడ్డి మాట్లాడుతూ.. నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు చేపడుతున్న సమయంలో అనేక అవరోధాలను ఎదుర్కొన్నానని, లక్ష్యాల నుంచి వెనక్కి తగ్గకుండా ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్ షిప్(పీపీపీ) పద్ధతిలో చేపట్టామన్నారు. సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలని ఆయన సూచించారు.